ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 16 సెప్టెంబరు, 2026 | పేజీలు :08

## ఉద్యమకారుడు రవీందర్‌కు మంత్రి వివేక్ నివాళి



**ప్రజాపక్షం/మందమర్రి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జె.రవీందర్ ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేశారని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ నాయకుల్లో ఒకరైన ఉద్యమకారుడు రవీందర్ ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవీందర్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రవీందర్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో అజాతశత్రువుగా, హుందాతనంతో వ్యవహరించిన ఆయన మృతి ఉద్యమ, రాజకీయ రంగాలకు తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా రవీందర్ కుటుంబానికి పూర్తి అండదండలు ఉంటాయని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## తెలంగాణ సాయుధ పోరాటం లేకుంటే
# ఈ ప్రాంతానికి విముక్తి లేదు




### ఇందుర్తి ప్రాంతంలో ప్రజల కోసం ప్రాణాలర్పించింది కమ్యూనిస్టులే
### సిపిఐ రాష్ట్ర కర్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కమ్యూనిస్టు పార్టీ నేతల ప్రాణ త్యాగాల మూలంగా తెలంగాణ ప్రాంతం విముక్తి కాబడిందని,రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సాక్షిగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమయ్యిందని,ఆ మహత్తర పోరాటాన్ని వక్రీకరిస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదని సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో మంగళ వారం ఇందుర్తి, గునుకులపల్లి, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లి, నవాబుపేట, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాలలో అమరులైన వీరుల స్మారక స్థూపాల వద్ద చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూల మాలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా,ఆకలి మంటలు,ఆర్థనాదాలు, అణచివేతలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం దాస్య శృంఖాలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నవాబుల పరిపాలనలో కొనసాగుతున్న హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం రాలేదని,దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది కమ్యూనిస్టులు పోరాటం చేశారని, హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల, దేశ్ ముఖ్లు, రజాకార్ల చేతిలో చితికి పోతున్న ప్రజల మాన,ప్రాణాలను కాపాడుకోవడం కోసం నిజాం పరిపాలన అంతం కోసం 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుద రైతాంగ పోరాటానికి బద్ధం ఎల్లారెడ్డి,రావినారాయణరెడ్డి, మక్దుం మొయుద్దీన్ లు పిలుపునిచ్చారని వారి పిలుపుతో వేలాది గ్రామాలలో లక్షలాదిమంది సాయుధ పోరాటానికి ముందుకు వచ్చారని, అనభేరి ప్రభాకర్ రావు,సింగిరెడ్డి భూపతి రెడ్డి ల దళం అనేక గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో సంఘాలు నిర్మించి నిజాం రజాకార్ పోలీసులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు చేశారన్నారు. వెట్టిచాకిరీ రద్దు చేయాలని, బానిసత్వం పోవాలని,దున్నే వాడికే భూమి వంటి నినాదాలతో అనేక కార్యక్రమాలతో ఊరువాడ ఉప్పెనలా ఉద్యమించారని గుర్తు చేశారు. వీరోచితంగా సాగిన ఆ మహత్తర పోరాటంలో 3,000 గ్రామాలు విముక్తి కాబడి, 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని,10 లక్షల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని వెంకటరెడ్డి

తరువాయి 2లో

## ఆయిల్ పామ్ సాగువైపు ప్రోత్సహించాలి



### లాభాలు, సబ్సిడీలపై అవగాహన కల్పించాలి
### కలెక్టర్ గరిమా అగర్వాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** సిరిసిల్ల అయిల్ ఫామ్‌తో వచ్చే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీపై రైతులకు అవగాహన కల్పిస్తూ సాగువైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ సాగు పురోగతి లక్ష్యాన్ని చేరుకోవడంపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉద్యాన వన వ్యవసాయ శాఖ అధికారులు, ప్రియునిక్ కంపనీ, డ్రిప్ కంపనీల ప్రతినిధులతో మంగళ వారం జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఇప్పటివరకు 709 ఎకరాలకు డ్రిప్ ఆమోదించగా, 502 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని ఈ వారంలో జిల్లావ్యాప్తంగా 143 టన్నుల దిగుబడి రాగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.35 లక్షలు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయిల్ ఫామ్ టన్నుకు రూ.24 వేలు, 25 వేలు ఉందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మద్ధతు ధర, దిగుబడి రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉండాలని ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన అధికారి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ ఫామ్ కంపనీ సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. పూర్తి వివరాలకు ఉద్యాన వన శాఖ అధికారి వీ గోవర్ధన్ , సిరిసిల్ల డివిజన్ 89777 14049, సిహెచ్ లోకేశ్, ఉద్యాన అధికారి వేములవాడ డివిజన్ 897771448 ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరజిల్లాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళ వారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని గాంధీనగర్, గణేష్ నగర్ వినాయక మండపాల వద్ద విగ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆది దే వుడు విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీ మొదటి పూజ విగ్నేశ్వరుడికె అని ఆ స్వామివారి దీవెనలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని తొమ్మిది రోజులు నియమ నిష్ఠలతో చేసే పూజ విగ్నేశ్వరుడిది పని ఆడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉత్సవా కమిటీ నిర్వాహకులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## వన సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర వెలకట్టలేనిది

### మేయర్ కొలగాని శ్రీనివాస్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** నగర అభివృద్ధికి ఇంజనీర్లే వెన్నుముక అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంజనీరింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణ, నిబద్ధతను స్ఫూర్తిగా తీసుకొని కరీంనగర్‌ను ఆధునిక సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ఇంజనీర్లు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. స్మార్ట్ సిటి లక్ష్యాల సాధనకు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే ప్రజా ధనానికి న్యాయం జరగాలని పనుల్లో నాణ్యతా లోపాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎస్ఈ, ఈఈలు, డీఈలు, కార్పోరేటర్లు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.



# డబుల్ రోడ్డు వేయాలంటూ నీళ్ల గుంతలో కూర్చొని నిరసన

ప్రజాపక్షం/గన్నేరువరం : గుండ్లపల్లి గ్రామం నుంచి పొత్తూరు వరకు వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టి అధ్వాన్నంగా ఉన్న రహదారికి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గన్నేరు వరంలో వినూత్న నిరసన తెలిపారు. రహదారిపై ఏర్ప డిన భారీ నీళ్ల గుంతలోనే కూర్చొని కాగితాల పడవలు చేసి నీటిలో వదులుతూ బిజెపి నాయకులు, కార్యక ర్తలు మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గుండ్లపల్లి పొత్తూరు రహదారి రోజురోజుకూ అధ్వాన్నంగా తయారవుతుండడంతో వాహనదారులు, బాటసా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద గుంతలు పడి వర్షపు నీరు చేరడంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారని అన్నారు. డబుల్ రోడ్డు వేస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనేకమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధు లకు విన్నవించినా ఫలితం లేకుండాపోయిందన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే చొరవ తీసుకొని గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పను



లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిప క్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్, కుర్ర హరీశ్, మచ్చ సాయికృష్ణ, పుల్లెల జగన్, ప్రశాంత్, టేపశాంత్ అనిల్, మునిగంటి లింగయ్య, బండి తిరుపతి, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ

ప్రజాపక్షం/గన్నేరువరం: గన్నేరువరం మండ లంలోని చాకలివానిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత స్కూల్ యూని ఫామ్‌లను గ్రామ సర్పంచ్ రేపాక బాసవ్వ మంగ ళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అన్ని రకాల వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. సకాలంలో పాఠ్య పుస్తకాలు, యూనిఫా మ్‌లు అందజేయడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపి ప్రభు త్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్కయ్య, ఉపా ధ్యాయురాలు రజిత, విద్యార్థులు, బాలయ్య, లావణ్య, కూన స్రవంతి, బామండ్ల శ్రీలత, రేపాక బాబు, కూన యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్: భారతదేశ ప్రముఖ ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జ యంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే సంద ర్భంగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంట ర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137ఏ కరీంనగర్ ఆధ్వర్యంలో వాసుదేవా ఆసుపత్రిలో స్థానిక ఇంజనీర్లను మంగ ళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమారస్వామి, అల్లాడి ఆనంద్ కుమార్, శ్రీరాముల శ్రీనివాస్ లను శాలువా, మెమెంటో, వాచ్‌తో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2 సాగర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ పిఆర్‌ఓ పుల్లాల శ్యామ్, ఎల్‌ఏసీ ఎగ్జిక్యూటివ్ రత్నమాల, సిద్దిపేట డీఎస్పీ సదన్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

## కుల వృత్తిని కాపాడండి

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : తమ కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న చిరు వ్యాపారులను ఆదుకో వాలని కోరుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ కమీషనర్‌కు పట్టణ ఆరె కటిక సంఘం ప్రతిని ధులు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో కుల వృత్తిపై సంబంధం లేని ఇతరులు పెద్దఎత్తున మాంసం దుకాణాలు ఏర్పాటు చేస్తుండడంతో తర తరాలుగా ఈ వృత్తినే నమ్ముకున్న చిన్న దుకాణ దారుల ఉపాధి తీవ్రంగా దెబ్బతింటోందని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే తమపై ఆధారపడిన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరె కటిక సంఘం అధ్యక్షులు హీరేకార్ మధు, ప్రతినిధులు నాంతబాద్ సతీష్, గజభీంకార్ నారా యణ, గోగికార్ రమేశ్, కోయల్‌కార్ రఘు, కోయల్‌కార్ గౌరాజీ, రవి, వెంకట్, సురేష్ తదిత రులు పాల్గొన్నారు.

## యువ ఆపద మిత్ర శిక్షణకు శాతవాహన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు


ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : విపత్తుల సమయంలో తక్షణ సహాయక చర్యలు అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎమ్‌ఎ) చేపట్టిన యువ ఆపద మిత్ర పథకానికి శాతవాహన విశ్వ విద్యాలయం పరి ధిలోని 120 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపిక య్యారు. వీరికి సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు మంచిర్యాల జిల్లా గుడిపేట్‌లోని 13వ బెటాలియన్ లో విపత్తు నిర్వహణపై వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకు బయలుదేరిన వాలం టీర్ల బస్సులను మంగళవారం యూనివర్సిటీ పరిపా లనా భవనం వద్ద వర్సిటీ ఓఎస్‌డి డా.డి.హరికాంత్, జిల్లా యువజన అధికారి జి.తిరుపతి రెడ్డి జెండా ఊపి




ప్రారంభించారు. ఈ శిక్షణలో ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర సమయాల్లో రక్షణ చర్యలపై వాలంటీర్లకు సమగ్ర శిక్షణ, ఎంపికైన ప్రతి వాలంటీర్‌కు రూ.10 వేల విలువైన డిజాస్టర్ కిట్, భీమా సౌకర్యం, శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలతో భవిష్యత్‌లో ప్రజా రక్షణకు సేవలు అందించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.కె. పద్మావతి, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.డి.విజయ్ కుమార్, డా.కె.తిరుపతి, డా.కె.అర్జున్, ఎలిజబెత్ రాణి, డా.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో ఏఆర్ కానిస్టేబుల్ అనిల్ ప్రతిభ

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : లడక్‌లో నిర్వహిం చిన ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో ప్రతిభ కనబరిచిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అనిల్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 72 కి.మీ అల్ట్రా మారథా న్‌ను 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో విజయ వంతంగా పూర్తి చేశారని సముద్ర మట్టానికి సుమారు 17,618 అడుగుల ఎత్తులో అత్యంత కఠినమైన కొండ ప్రాంతాలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదు ర్కొంటూ పట్టుదల, ఆత్మ విశ్వాసంతో లక్ష్యాన్ని పూర్తి చేయడంతోపాటుగా మరుసటి రోజు లడక్ మర్ధన్ 42.2 కి.మీ పూర్తి చేశారని పేర్కొన్నారు. ప్రజాసేవలో నిరంతరం విధులు నిర్వర్తిస్తూనే ఇటువంటి ప్రతిష్టా త్మక ఈవెంట్లలో పాల్గొంటూ విజయాలు సాధించడం ద్వారా పోలీస్ ఫోర్స్‌లోని యువ సిబ్బందికి అనిల్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భవిష్యత్‌లో ఇటు



వంటి పోటీల్లో మరింత ప్రావీణ్యం సంపాదించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాంక్షించారు. పర్వతం నన్ను పరీక్షించినప్ప టికీ విజయంతో నేను సమాధానం చెప్పానని ఏఆర్ కానిస్టేబుల్ అనిల్ పేర్కొన్నారు. ఖర్దుంగ్ లా పర్వత మార్గంన శారీరక, మానసిక సామర్థ్యాలకు ఒక కఠిన మైన పరీక్షగా నిలిచిందన్నారు. ప్రతి అడుగు నా పరిమి తులను పరీక్షించినప్పటికీ నా ఆత్మ స్థైర్యాన్ని మాత్రం ఓడించలేకపోయింది. ఎన్ని సవాళ్లు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగి 72 కి.మీ పరుగును పూర్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో మంటపాల్లో విఘ్నేశ్వరుడి ప్రతిష్ట

ప్రజాపక్షం/మానకొండూర్ : మండలం లోని గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినా యక చవితి సందర్భంగా భక్తులు ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన మండపాల్లో విఘ్నేశ్వ రుడి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వ హించారు. వేద పండితుల మంత్రోచ్చార ణలు, మంగళవాయిద్యాల నడుమ గణనా ధుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంతోపాటు 29 గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, కాల నీలు, వీధుల్లో యువజన సంఘాలు, భక్త మండళ్ల, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆకర్షణీయంగా వినా యక మండపాలను ఏర్పాటు చేశారు. మండపాలను విద్యుద్దీపాలు, పూలతో అలంకరించి భక్తులను ఆకట్టు కునేలా తీర్చిదిద్దారు. గ్రామాల్లోని యువత భక్త మండళ్ల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఊరేగిం పుగా తీసుకొచ్చి మండపాల్లో ప్రతిష్టించారు. గణనా థుడి నామస్మరణతో గ్రామాలలోని వీధులు మార్మో గాయి. చిన్నారులు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా మండపాలకు చేరుకొని గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నవ



రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండపాల వద్ద ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**వేగురుపల్లిలో సర్పంచ్ ప్రత్యేక పూజలు**

వేగురుపల్లి గ్రామంలో గణపతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ పడాల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మండ పంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనం తరం సర్పంచ్ కుటుంబ సమేతంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షిస్తూ పూజలు నిర్వహించారు.

## తెలంగాణ సాయుధ పోరాటం లేకుంటే ఈ ప్రాంతానికి విముక్తి లేదు

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న సాయుధ పోరాటం మరింత ఉధృతమవుతున్న తరుణంలో నైజాం నవాబు ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి 1948 సెప్టెంబర్ 17న భారత దేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగింద న్నారు. ఇందుర్తి ప్రాంతంలో ప్రజల కోసం పనిచేసింది కేవలం కమ్యూనిస్టు నేతలేనని, దొంగ అప్పు పత్రాలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా ముస్కు రాజిరెడ్డి గునుకుల జనార్ధన్ రెడ్డి కూన ముత్తయ్య లాంటి అనేక మంది రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి అప్పు పత్రాలను తగలబెట్టిన చరిత్ర ఉందని, ఈ ప్రాంతంలో పార్టీని నిలబెట్టడంలో ఆనాటి మహనీయులు ఎంతోమంది త్యాగం చేశారని వారి త్యాగాల వల్లనే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నా మని చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కరీంనగర్ జిల్లా సిపిఐ నేతలు అగ్రభాగాన నిలిచా రని,ఉద్యమ సేనాని,కరీంనగర్ మొట్టమొదటి పార్లమెంట్ సభ్యుడు బద్దం ఎల్లారెడ్డితో పాటు సిపిఐ కరీంనగర్ జిల్లా మొట్టమొదటి అన భేరి ప్రభాకర్ రావు లాంటి ఎంతో మంది గొప్ప నేతలు సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని, కమ్యూనిస్టు పార్టీ కంచు కోట, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్క సిపిఐ కార్య కర్త కృషి చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,నాగెల్లి లక్ష్మారెడ్డి, అశోక్, కొయ్యడ సృజన్ కుమార్,న్యాలపట్ల రాజు, స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,అంటె చిన్న స్వామి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, బోయిని పటేల్, సత్యనారాయణ, సురేందర్ రెడ్డి,చింతపూల రాములు, నరేందర్, శంభు రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మురళి పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన డిఎస్‌పి నాగేంద్రచారి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణ పరిధిలోని మానేరు నది తీరంలో గల బ్రిడ్జి వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాలను మంగళవారం సిరిసిల్ల డిఎస్పీ నాగేం ద్రచారి, సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సజావుగా జరిగేలా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, అవస రమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. వీరి వెంట సిరిసిల్ల టౌన్, రూరల్ సిఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్సై అశోక్, సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధికి స్థానికుల చేయూత

ప్రజాపక్షం/కొత్తపల్లి : కొత్తపల్లి మండలం ఎలగందుల బోనాల పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న రాచ మల్ల శ్రీనివాస్ ఆదర్శంగా తీసుకొని పూర్వ విద్యార్థి సత్త అనిల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, ప్లేట్లతో పాటు కప్పులను పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఉపా ధ్యాయుడు శ్రీనివాస్ చేస్తున్న సేవలకు స్ఫూర్తి పొంది తనవంతు సహాయంగా విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, అన సూర్య, చంద్రయ్య, మహేందర్, మధు, రాకేశ్, శ్రీకాంత్, అనిల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లోన్లు చార్జీల పేరిట 'తెలంగాణ గ్రామీణ బ్యాంక్' మోసం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మహిళా స్వయం సహకార సమృద్ధిలో రుణాలు పేరిట చార్జీల వసూలు చేయడంపై ఎల్లారెడ్డిపేట బ్రాంచ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మోసం చేస్తుందని మండల బీజేపి అధ్యక్షులు రేపాక రాంచంద్రారెడ్డి ఆరోపించారు.ఎస్‌ఎచ్‌జి సమ్మ ద్ధిలో ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన ఫీజులను గ్రూప్‌లో చార్జీలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.ఆర్‌బిఐ గైడ్ లైన్ ప్రకారం లెండింగ్ బ్యాంకులో భరించాలి కాని మహిళ సంఘాల గ్రూప్ నుండి వసూలు చేయడం విరుద్ధం అని అన్నారు.వెంటనే వసూలు చేసిన ఫీజులను మహిళలకు చెల్లించా లని ఎల్లారెడ్డిపేట గ్రామీణ బ్యాంకుపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని మీడియా ప్రకటన చేశారు.

# అడవిలో అడ్డంగా చెట్లను నరికేశారు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** 50 సంవత్సరాలుగా ఓబులాపూర్ తండా గ్రామస్తులంతా కలసి అటవీ భూమిని కాపాడుకుంటూ చెట్లను పెంచామని కానీ కొందరు వ్యక్తులు అక్రమంగా ఫారెస్టులో చెట్లను అడ్డంగా నరికివేశారని ఓబులాపూర్ గ్రామస్తులు అన్నారు. గత సంవత్సరం క్రిందట కూడా అదే ప్రాంతంలో టేపాంతంలో చెట్లను నరికి వేశారని, రత్నాపూర్ గ్రామంకు చెందిన ఓ ప్రజా ప్రతినిధి వర్గానికి చెందిన వారే ఈ చెట్లు నరికి వేశారని ఆరోపించారు. ఈ వివాదం కోర్టు పరిధిలో ఉందని అయినప్పటికీ పరిష్కారం కాకముందే తిరిగి మరల ఫారెస్ట్ భూమిని ఆక్రమించుకునేందుకు చెట్లను నరికి వేసిన వ్యక్తులను గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఓబులాపూర్ తండా గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కాగా చెట్లను నరకి వేసిన ప్రాంతాన్ని రైకల్ రేంజ్ పరిధిలోని అటవీ శాఖ అధికారులు పరిశీలించారు.



## ఘనంగా హిందీ, ఇంజనీర్స్ దినోత్సవం



**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ భాషా దినోత్సవం మరియు ఇంజనీరింగ్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లక్ష్య సాధనకు ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని సూచించారు.మాతృ బాష తో పాటు హిందీలో మాట్లాడాలని విద్యార్థులకు సూచించారు.ఇంజనీరింగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య ను సన్మానించారు.ఈ కార్యక్రమంలోమోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, నాయకులు గోపి రాజరెడ్డి,తలారి రాజేష్, సివిల్ ఇంజనీర్ గాలి రాజు,ఉపాధ్యాయులు కలవకోట కార్తీక్, గిరిధర్, గంగరాజం, రజినీకాంత్ లు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి బి. కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 23 మంది ఉత్తమ ఉపాద్యాయుని, ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యా రంగానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ శాలువాలు, జ్ఞాపికలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ చేకుట అరుణ శేఖర్, మండల పరిషత్ సలీం మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాద్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యుగంధర్ వర్మ, అచ్యుత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో వినాయక చవితి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో వినాయకులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేపట్టారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి తదితరులు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆ ఊరిలో అన్ని మట్టి గణపతులే



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వినాయక చవితి వస్తే చాలు ఎక్కడ చూసినా పాస్టర్ ఆఫ్ పారిస్ (పి ఓ పి )విగ్రహాలు ,రసాయన రంగులు ,నీటి కాలుష్యం అనేది మామూలే.భారీ విగ్రహాలతో ఆర్భాటం చేసి ఆ తర్వాత చెరువులు ,కుంటలను కలుషితం చేయడం ప్రతి సంవత్సరం చూస్తూనే ఉన్నాము.కానీ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ యువత మాత్రం ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు . గ్రామంలో ఎన్నో ఏళ్లుగా వినాయక మండపాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులను మాత్రమే ప్రతిష్టిస్తున్నారు. ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన 12 వినాయక మండపాల్లోనూ 12 ప్రధాన వినాయక విగ్రహాలను మట్టితోనే తయారు చేసినవి ప్రతిష్ఠించడం గ్రామానికి గర్వకారణమని గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ ఇచ్చిన పిలుపు మేరకు మండప నిర్వాహకులు, యువత, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి మట్టి వినాయక విగ్రహాలనే ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.భక్తితో పాటు బాధ్యత కూడా ముఖ్యమని తమ ఆలోచన అని యువకులకు తెలిపారు .

**యువతకు అండగా నిలుస్తున్న సర్పంచ్ :** ఈ మంచి ఆలోచనకు గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ యువతకు అండగా నిలుస్తున్నారు. తాను సర్పంచిగా గెలిచి 9 నెలల అనతి కాలంలోనే గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ ,యువతను ప్రోత్సాహిస్తూ అవసరమైన సహకారం అందిస్తూ ముందుకు నడిపిస్తున్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/రాయికల్ :** పట్టణంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్ మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో విస్డం హై స్కూల్ కు చెందిన విద్యార్థులు కబడ్డీ అండర్ 17 బాల బాలికల విభాగంలో మారంపల్లి శ్రేయాస్, పంచతి విష్ణుప్రియ, మధు వర్షిని, వాలీబాల్ అండర్ 17 బాల బాలికల విభాగంలో కాసారపు మహీధర్, ఐలవేణి మహిత, మూల వరునిక, అండర్ 14 వాలీబాల్ బాలబాలికల విభాగంలో ఎద్దండి రూప్యరెడ్డి, గోపు జాశ్విని, ముక్కెర సిద్దు, అండర్ 14 కబడ్డీ లో ధనరేకుల హర్షిత్,అండర్ 17 అండర్ 14 ఖోఖో లో మేకల రిషిత్ యాదవ్, పులవేణి మహీధర్, బోడ మిధున, అథ్లెటిక్స్ లో అండర్ 17 బాయ్స్ డిస్కస్ త్రో కాసారపు మహీధర్ ప్రథమ స్థానం, అండర్ 14 గర్ల్స్ విభాగంలో చిదుమళ్ళ శాన్విక 100, 200,హై జంప్ లో మొదటి స్థానం, బోడ మిధున ( లాంగ్ జంప్ &200మీ )ద్వితీయ స్థానం, 14 బాయ్స్ డిస్కస్ త్రో లో ముక్కెర సిద్దు ద్వితీయ స్థానం,అండర్ 17 బాయ్స్ క్రికెట్ విభాగంలో కాసారపు మహీధర్, మేకల రిషిత్ యాదవ్, బోరకుంట హర్షిత్, అండర్ 14 బాయ్స్ లో నక్కదాసరి రిత్వేష్, పులవేణి మహిధర్, లింగాల నిశితార్ద్, ముక్కెర సిద్దు, తుమ్మల నిక్షిత్, అండర్ 17, 14 గర్ల్స్ చెస్ విభాగంలో ఉమ్మె కుల్సుం, ఎలిపెద్ది అక్షర అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ పీడీ కె. రాజగోపాల్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పి ఈ టి లు రవిశ్ రెడ్డి, సునీత ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు అభినందించారు.

## ఎస్టిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ధర్మపురి:** ఎన్నికల సమయంలో ఎస్టీ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎస్టీ సామాజిక వర్గం నాయకులు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,ధర్మపురి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్‌కుమార్, పెగడపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగవత్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గిరిజనులు, ఆదివాసీలు,బంజారాలు, కోయ తదితర ఎస్టీ వర్గాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు.తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించారని, ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచారని పేర్కొన్నారు.మిషన్ భగీరథ ద్వారా తండాలకు తాగునీరు అందించడంతో పాటు హైదరాబాద్‌లో బంజారా భవన్ కోసం విలువైన స్థలం కేటాయించి భవనాన్ని నిర్మించారని వివరించారు. హామీలు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ఎస్టీ సామాజిక వర్గం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, సీనియర్ నాయకులు సంగి శేఖర్, చిలువేరి శ్యామ్‌సుందర్, ఎల్లగౌడ్, చుక్క రవి, తరాల కార్తీక్, అనంతుల లక్ష్మ ణ్, బాకీ శేఖర్, కాశెట్టి విజయ్, నాగవత్ చిరంజీవి, కోట లక్ష్మ ణ్, గుర్రాల రాజు, గుర్రాల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలతో అన్నదాతల సతమతం



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** సకాలంలో వర్షాలు పడక అన్నదాతలు నానా అవస్థలు పడుతుంటే, కేంద్ర ప్రభుత్వం యూరియా యాప్ తో, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కోతలు విధిస్తూ అన్నదాతలను అయోమయానికి గురిచేసి సతమతం చేస్తున్నాయని గుండంపల్లి గ్రామ రైతు జగ్గిల గంగాధర్ అన్నారు. ప్రజలు రైతుల ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులకు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని నేతల పనితీరుతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని రాష్ట్రంలో రైతులు ప్రభుత్వాలను అడుక్కునే పరిస్థితికి దిగజార్చి బిక్షమెత్తుకునే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వాలను చేతులు చాచి అడుక్కునే అన్నదాతలు కన్నెర్ర చేస్తే కనుమరుగవుతాయని రాజకీయ పార్టీల నేతలు తెలుసుకోవాలని హితువు పలికారు. రైతులు పడుతున్న ఇబ్బందులపై రాజకీయ పార్టీల నేతలు పునరాలోచన చేయాలన్నారు.

## విశ్వకర్మ బ్రహ్మోత్సవాలలో పంచాహ్నిక విశ్వకర్మ వ్రతం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి మాత సంఘ భవనంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాల లో భాగంగా మంగళవారం త్వష్ట బ్రహ్మ పూజ , మంటప పూజలో ఎదులాపురం భాస్కరాచార్యులు, కట్ట సత్యనారాయణ ఆచార్యులు, ఆధ్వర్యం లో సాముహిక విశ్వకర్మ వ్రతం నిర్వహించారు.విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాల కార్యక్రమంలో విశ్వకర్మ భగవానుని జిల్లా విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అయిల సత్యం (టీవీ )జగిత్యాల పట్టణ విశ్వ బ్రహ్మ సంఘం అధ్యక్షులు సంకోజు వెంకటరమణ, భూమయ్య , జగిత్యాల కౌన్సిలర్ కోరు కంటి రాము దర్శించుకున్నారు . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ నాయకులు స్థానిక రాజకీయ నాయకులు ప్రజలు కుల మత వర్గ వర్ణ జాతి భేదం లేకుండా అధిక సంఖ్యలో విశ్వకర్మ భగవానుని ఉత్సవాలలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో 20 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారని సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్యాల లక్ష్మ ణ్ తోట శ్రీనివాస్, జెల్లా రాజేశ్వర్,మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్,మాజీ ఏఎంసీ చైర్మన్ కదుర్క నరసయ్య ,శరత్ గౌడ్ నాయకులు ఆదిరెడ్డి, రవికుమార్, చింతల రమేష్, మేకల సతీష్ లక్ష్మ ణ్,తదితరులు ఉన్నారు.

# 18న పెద్దపల్లిలో రాష్ట్రస్థాయి రైతు సదస్సు

**ప్రజాపక్షం/ముత్తారం:** రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న రాష్ట్రస్థాయి రైతు సదస్సు నిర్వహించనున్నట్లు సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ డా.దుర్గం నగేష్ తెలిపారు. మంగళవారం మంథని డివిజన్ కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన నాయకుడు ఉట్ల శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో ఈ నెల 18న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సదస్సు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, వ్యవసాయ రంగంలో నెలకొన్న వివిధ సమస్యలు,రైతుల ఆత్మహత్యలు తదితర కీలక అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు.రైతుల సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాలు, మేధావులు,కార్మికులు, మహిళలు, విద్యార్థులు,బహుజన,అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుడు, ప్రొఫెసర్,ఎమ్మెల్సీ కోదండరామ్, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కాసిమ్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు డా. దుర్గం నగేష్,పేగ నరేష్‌లు తెలిపారు.దేశంలో



అన్నదాతల పరిస్థితిపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ సదస్సును ఒక వేదికగా చేసుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ కొరారి బాపు,జిమ్మిడి శాంతి కుమార్, రామటైంకి విశ్వనాథ ప్రతాప్, పుల్లూరి మల్లేష్‌లతో పాటు పలువురు రైతులు,మహిళలు పాల్గొన్నారు.

## నూతన మత్స్య పారిశ్రామిక చైర్మన్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా నియమితులైన కంకణాల చిన్న కొమురయ్యను ప్రముఖ రైస్ మిల్లర్ మిథిల ఇండస్ట్రీస్ ఎండి ఆకినపల్లి సత్యం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మత్స్యశాఖ డైరెక్టర్ పోచవేని రవి, రైస్ మిల్ ఆపరేటర్స్,గుమస్తాలు హమాలి కార్మికులు పలువురు మత్స్యకారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఖో- ఖో పోటీలకు విద్యార్థి ఎంపిక




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** ఈ నెల 12వ తేదీన అప్పన్నపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పెద్దపెల్లి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా సెలక్షన్ ట్రయల్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈనెల 16వ తేదీన హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి సూఫియాన్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ మరియు ప్రధానోపాధ్యాయులు హకీంఖాన్ విద్యార్థిని అభినందించారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వేంనూర్ గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులను సర్పంచి కోల లత మంగళవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జీపీవో సుజాత, పంచాయతీ కార్యదర్శి కావ్యశ్రీ, వార్డు సభ్యులు బాకి స్రవంతి, మేడి రాజేశంగౌడ్, గూడ లక్ష్మి, చొప్పదండి పద్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టిఆర్‌పి కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం

కాసిపేట ఉదయ్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు కాసిపేట ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మాదం రజినీకుమార్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిసి కాసిపేట ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. వారికి వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు అందజేశారు.కార్మికుల సంక్షేమమే ధ్యేయంనూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట ఉదయ్ కుమార్ మాట్లాడారు. శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు అండగా నిలిచి,చట్టబద్ధంగా అందాల్సిన వేతనాలు,సౌకర్యాలు,భద్రత కల్పించేలా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక విభాగాన్ని మరింత పటిష్టం చేసి, కార్మికుల గొంతుకగా నిలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని కాసిపేట ఉదయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నంపుల్లి శివదాస్,జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్,జిల్లా కార్యదర్శి,మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అడ్లూరి గంగారాం, అంజిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మిక శోభ.. పర్యాటకులను మురిపిస్తున్న మచ్చుపేట

మచ్చుపేట శివారులో 1946 నాటి పురాతన ‘బగుళ్ళ ఆలయం’!




**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ శివారులోని ‘బహుగుహ్య దేవస్థానం’ (బగుళ్ళ ఆలయం) పురాతన చారిత్రక సంపదకు నిలయంగా మారుతోంది.1946 కాలం నాటి ఎంతో పురాతనమైన ఈ ఆలయం నేటికీ చెక్కుచెదరకుండా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.ఇక్కడి ప్రకృ తి రమణీయత, చుట్టూ అల్లుకున్న అడవి,పక్కనే పరవళ్లు తొక్కే జలపాతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ క్షేత్రంలో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి,శ్రీ విఘ్నేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, జోడు లింగాల ఆలయాలతో పాటు దైవ స్వరూపాలు భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్నాయి. రోజురోజుకూ ఈ ఆలయ విశిష్టత చుట్టుపక్కల ప్రాంతాలకు పాకడంతో, భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుంటూ, తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు.

**దాతల సహకారంతో మారుతున్న క్షేత్ర రూపురేఖలు :** ఒకప్పుడు పెద్దగా బాహ్య ప్రపంచానికి తెలియని ఈ పురాతన ఆలయం,ప్రస్తుతం కొంతమంది దాతల ఉదారత,సహకారంతో వేగంగా వెలుగులోకి వస్తోంది. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడంతో మౌలిక వసతులు మెరుగవుతున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ బగుళ్ళ క్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేసి,ప్రముఖ పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

**మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేస్తాం :** సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్* ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈ బగుళ్ళ ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ చారిత్రక ఆధ్యాత్మిక కేంద్రాన్ని భక్తులకు అన్ని వసతులు కల్పించేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వే డుకలకు ఘనంగా, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారుల ను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ బి. శ్రీ రాములు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్స వ వేడుకలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రోటోకాల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని తెలిపా రు. వేడుకలకు సంబంధించి శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు,ఆహ్వానితులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేడుకల ప్రాంగణంలో త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, అత్యవసర సేవలకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైద్య బృందాలను అందుబాటులో ఉం చడంతో పాటు అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.వేడుకల సందర్భంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లను పోలీస్ శాఖ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళాజాతర కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రజా కళాజాతర కరపత్రం ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటి సభ్యులు యాకుబాన్న మాట్లాడుతూ1960–70కల్లోల కాలంలో లో అరుణోదయ పురుడు పోసుకుందన్నారు.విప్లవోద్యమానిర్మానానికి పసి ప్రాయంనుండే కామ్రేడ్ విమలక్క తన పాటల ప్రస్థానం మొదలుపెట్టింది. సమాజంలోని అన్నిరకాల వివక్షతల పై సాంస్కృతిక పోరాటం సాగిస్తుందన్నారు.విమలక్క 50ఏండ్ల ప్రస్థానంసందర్భంగా సెప్టెంబర్ 26,27,28 తేదీల్లోహైదరాబాద్ బాగ్ లింగంపల్లి ఆర్‌టిసి కళ్యాణ మండపంలో అరుణోదయ 50గంటల ప్రజాకళా" జాతర నిర్వహిస్తుందాన్నారు. ప్రజా కళా జాతర సందర్భంగా అరుణోదయ విమలక్క ప్రజా "సాంస్కృతికోద్యమప్రస్థానం, విప్లవ సాంస్కృతీకొద్యమం దశా దిశ అనే పుస్తకం విలువరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలోరైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం,అరుణో దయ నాయకులు పద్మ, తిర్రి బాల కృష్ణా, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీవిముక్తి )పెద్దపల్లి జిల్లా కన్వీనర్ లలితక్క, కో కన్వీనర్ నూర్ భీ, స్వరూప, ఎఐఎఫ్‌టియు నాయకులు కోరేపు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ ప్లేట్స్ వద్దు స్టీల్ ప్లేట్లే ముద్దు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడమే కాకుండా భక్తుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత నిస్తూ పేపర్ ప్లేట్స్ వద్దు స్టీల్ ప్లే ముద్దు అని గణేష్ నగర్ ఉత్సవ కమిటీ వారు గణేష్ మండపం వద్ద నిత్యం నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పేపర్ ప్లేట్స్ బదులు స్టీల్ ప్లేట్స్ ఉపయోగిస్తున్నారు.సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని గణేష్ నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించడంతో పాటు దర్శనానికి వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహిస్తూ ఉంటారు.పేపర్ ప్లేట్స్ పర్యావరణానికి చేటు అని దీనితో భక్తుల ఆరోగ్యం పై ప్రభావం పడే అవకాశం ఉందని ఉండడం వలన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 200 కు పైగా స్టీల్ ప్లేట్లు తెప్పించి అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి రాజు, కార్యదర్శి కోడూరు వెంకటేశం, కోశాధికారి రాయిల్ల నవీన్,ఐత రాజు పల్లి గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నరసయ్య పల్లి గ్రామ సర్పంచ్. డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు,ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీజినల్ స్థాయి బాడి బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఐఇ డిజియం




**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి బాడిబిల్డింగ్. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా ఐఇ డిజియం బి.టి.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు.అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్శా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ర సదానందం,ఇతర నిర్వాహకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# కెకె 5 గనిలో కార్మికుడికి ప్రమాదం



**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి మందమర్రి ఏరియాలోని కెకె 5 గనిలో విధులు నిర్వహిస్తున్న కస్తూరి శంకరయ్య అనే కార్మికుడిపై పైభాగం నుంచి అకస్మాత్తుగా భారీ బండ పడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. రాత్రి షిఫ్టులో ఎస్‌డిఎల్ వాహనంపై పనిచేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో శంకరయ్య స్పృహ కోల్పోయాడు. వెంటనే స్పందించిన సహచర కార్మికులు, యాజమాన్యం బాధితుడిని ఆర్‌కెపి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. గనుల్లో ప్రమాదకర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు యాజమాన్యాన్ని కోరుతున్నారు.

# మల్యాలలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం / జన్నారం :** మల్యాల గిరిజన గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. దోమల నివారణకు డ్రైడే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి నవనీల, ఆరోగ్య సహాయకుడు కొల్లూరి కమలాకర్, ఏఎన్ ఎం పద్మ, పంచాయతీ కార్యదర్శి కలీం, ఆశా కార్యకర్త తిరుమల, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత సాగును ప్రోత్సహించాలి

### ఎఇఒ వినోద

**ప్రజాపక్షం / జైనూర్ :** రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి కృషి చేయాలని ఎఇఒ వినోద సూచించారు. జైనూర్ మండలం ఉషేగావ్ గ్రామంలోని రైతు వేదికలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సహజ వ్యవసాయంతో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు నాణ్యమైన పంటలను సాగు చేయవచ్చని రైతులకు వివరించారు.

# ఉచిత కంటి ఆపరేషన్లకు 12 మంది ఎంపిక

### సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా చూపు పొందిన ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల సమస్యలతో బాధపడుతున్న మరో నలుగురికి సమాచారం అందించి చికిత్స పొందేలా ప్రోత్సహించాలని సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 28 మంది హాజరు కాగా 17 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. అందులో 12 మందిని సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత సొంత ఖర్చులతో సురక్షిత రవాణా, ఉచిత భోజన వసతి కల్పించి బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరంలో ఎంపికైన మరో 15 మందికి త్వరలోనే ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేలాది మందికి ఉచితంగా ఆపరేషన్లు చేయించినట్లు పేర్కొన్నారు. ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి, కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలికలు, మహిళల భద్రతపై అవగాహన




**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని, వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కాగజ్ నగర్ షీ టీం ఇన్‌చార్జి ఎఎస్ఐ సునీత సూచించారు. జిల్లా ఎస్‌పి నితికా పంత్ ఆదేశాల మేరకు మంగళవారం సిర్పూర్ టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో బాలికలు, మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళా భద్రతా చట్టాలు, ఆపద సమయంలో స్పందించే విధానం, డయల్ 100, 112 వినియోగంపై వివరించారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆపదలో ఉన్నవారు, సమస్యలు ఎదుర్కొంటున్నవారు కాగజ్ నగర్ షీ టీం నంబర్ 8712670565కు సమాచారం అందించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు రమణ, ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు రమాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రకృతి సాగు వైపు రైతులు మళ్లాలి

### జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకట్



**ప్రజాపక్షం / కౌటాల :** ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మళ్లాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకట్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ముత్యంపేట గ్రామానికి చెందిన ఎంపికైన రైతులకు ఎన్‌ఎంఎన్‌ఎఫ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట్ మాట్లాడుతూ బీజామృతం, జీవామృతం, నీమాస్త్రం, అగ్నాస్త్రం, దశపర్ణి కషాయం తయారీ, వినియోగం, ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జి. ఘన్‌శ్యామ్, ఎస్. సాగర్, ఎం. రాజేశ్వరు, ఆర్. రేష్మిత, ఎస్. కల్పన, ఎఎంసి డైరెక్టర్ కే. సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ముత్యంపేట ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు బండురావు, మోతిరాం, కృషి సఖీలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల నిర్మించాలి

### జెఎసి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు వినతి



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** పెంచికల్‌పేట్ మండల కేంద్రంలో సమీకృత గురుకుల పాఠశాలను నిర్మించాలని కోరుతూ జెఎసి ఆధ్వర్యంలో సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు అందజేశారు. ఛలో కాగజ్ నగర్ కార్యక్రమంలో భాగంగా నాయకులు ప్రజాప్రతినిధులను కలిశారు.ఎల్కపల్లి శివారులోని సర్వే నంబర్ 61లో గుర్తించిన 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేయించి పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టేలా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హామీ ఇచ్చినట్లు జెఎసి నాయకులు తెలిపారు. పెంచికల్‌పేట్ మండల కేంద్రంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుతో విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ ఎలగందుల తిరుపతి, రమేష్, సాయికిరణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సముద్రాల రాజన్న, బిజెపి మండల అధ్యక్షుడు కుకిడె రాజేశ్వర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్టి శ్రీనివాస్, సర్పంచులు భక్తు రాంచందర్, షేక్ ఉస్మాన్, చప్పిడే రవీందర్, అల్లూరి రాజేశ్వరి రాజు, నాయకులు శంకర్ గౌడ్, సత్యనారాయణ, సదాశివ్, డొకే నారాయణ, రాజన్న, మధుకర్, రాకేష్, ప్రభాకర్, అనంత్ రావ్, గణపతి, సంజీవ్, నరేష్, మల్లేష్, అనిల్, దిగిడే సంతోష్, సందీప్, సాకీర్, జునైద్ ఖాన్, శేఖర్, రాజ్ కుమార్, ఎండి శరీఫ్ పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ, కిడ్నాప్ కేసులో ఆరుగురు అరెస్ట్: డిఎస్‌పి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/మావల:** నకిలీ కరెన్సీ పొందేందుకు యత్నించి మోసపోయి, ఆపై డబ్బులు రాబట్టేందుకు కిడ్నాప్ నాటకమాడిన రెండు వేర్వేరు కుసుల్లో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన దీపక్, అలోక్, సురేందర్‌లు నకిలీ కరెన్సీ ముఠాకు రూ.5లక్షలు ఇచ్చి మోసపోయారు. ఆ డబ్బులు రాబట్టేందుకు షేక్ షకీబ్, మహ్మద్ సితార్, ప్రథమ్‌లు సురేందర్‌ను అదుపులోకి తీసుకుని, భార్యకు ఫోన్ చేయించి రూ.5లక్షలు కిడ్నాప్ డ్రామా ఆడారు. బాధితురాలి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు దస్నాపూర్ వద్ద నిందితులను పట్టుకున్నారు. కిడ్నాప్ కేసులో ముగ్గురిని, నకిలీ కరెన్సీ వ్యవహారంలో ముగ్గురిని అరెస్ట్ చేసి కారు, ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నాగ్‌పూర్ ముఠా కోసం గాలిస్తున్నామని డిఎస్పీ చెప్పారు. సీఐ ప్రేమ్‌కుమార్, ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

# భూరిసర్వేని పకడ్బందిగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ చిత్రు



**ప్రజాపక్షం/నేరడిగొండ:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతిలో భాగంగా భూముల రిసర్వేని పకడ్బందిగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు సూచించారు. మంగళవారం బుద్ధికొండ గ్రామంలో కొనసాగుతున్న సర్వే పనులను ఆయన నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే రికార్డులపై గ్రామ పెద్దలు, అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏడీ ఎల్. ప్రభాకర్, తహసిల్దార్ ఎంఎ ఖలీమ్, సర్వేయర్ శంకర్, సర్పంచ్ మహేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్లు ఎస్‌ఐఆర్ నమోదు సరిచూసుకోవాలి

### సర్పంచ్ వెంకటరామ్



**ప్రజాపక్షం/నేరడిగొండ:** ఓటర్ జాబితా సవరణలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్‌ఐఆర్ నమోదును సరిచూసుకోవాలని వెంకటాపూర్ సర్పంచ్ రూపావత్ వెంకటరామ్ సూచించారు. వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం ఓటర్ల హియరింగ్ నిర్వహించారు. నోటీసులు అందిన ఓటర్ల వద్ద నుంచి సంబంధిత పత్రాలను అధికారులు సేకరించి పరిశీలించారు. జాబితాను సరిచూసుకోవడం ద్వారా ఓటు హక్కును పరిరక్షించుకోవచ్చని సర్పంచ్ తెలిపారు. బిఎల్ఓ చంద్రకళ, నాయకులు గంగారాం, కృష్ణ, సాయిరామ్, రియాజ్, రాజారామ్, పోశెట్టి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు : సిఐ రమేష్

**ప్రజాపక్షం/నేరడిగొండ:** పంటల రక్షణ కోసం అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవని సీఐ సిహెచ్ రమేష్ హెచ్చరించారు. కుప్టి వద్ద లారీ ప్రమాదం తర్వాత భయంతో పరారైన క్లీనర్ రూపేష్(21), గాంధారి శివారులోని చేనులో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడన్నారు. రైతు చంద్రబాన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# మున్సిపాలిటీలో వీధికుక్కలు, కోతుల స్వైరవిహారం

## నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు



**ప్రజాపక్షం/చెన్నూరు :** పట్టణంలో వీధికుక్కలు, కోతుల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనల నడుమ కాలం వెళ్లదీస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇవి గుంపులుగా సంచరిస్తూ ప్రజలపై దాడులకు తెగబడుతుండటంతో బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. ఏకంగా మున్సిపల్ కార్యాలయంలోకే వీధి కుక్కలు, కోతులు చొరబడుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ పురపాలక అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెన్నూరు పురపాలక పరిధిలోని ప్రధాన రహదారులు, పాఠశాలల ప్రాంగణాలు, మార్కెట్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బడులకు రాకపోకలు సాగించే చిన్నారులను వెంబడించి దాడులు చేస్తుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు నివాస ప్రాంతాల్లో కోతుల గుంపులు ఇళ్లపైకి దూకుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.నిధులు కేటాయించినా ఫలితం శూన్యం వీధి కుక్కల స్టెరిలైజేషన్, కోతుల నివారణ చర్యల కోసం దాదాపు తొమ్మిది లక్షల రూపాయల నిధులు కేటాయించినా క్షేత్రస్థాయిలో ఫలితం మాత్రం శూన్యంగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆరంభంలో ఒకట్రెండు రోజులు కుక్కలు, కోతుల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు హడావుడి చేసినప్పటికీ, ఆ తర్వాత నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేటాయించిన నిధులను పాలకవర్గం దారి మళ్లించిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కోతుల బెడద తీవ్రతపై అటవీ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన కరువైందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీవ్రమవుతున్న ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే ప్రత్యేక చొరవ చూపాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వీధి కుక్కలకు వెంటనే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేపట్టాలని, జనావాసాల్లో సంచరిస్తున్న కోతులను బంధించి సుదూర అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# పురుషోత్తం రావు ఆశయాల సాధనకు కృషి

## సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం పురుషోత్తం రావు 27వ వర్ధంతి సందర్భంగా కాగజ్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన చిత్రపటానికి, నౌగాం బస్తీలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పురుషోత్తం రావు చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం కాగజ్ నగర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వరరావు, చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు మనోహర్ గౌడ్, పాల్వాయి సుధాకర్ రావు, ధోని శ్రీశైలం, పుల్ల అశోక్, రాచర్ల మహేష్, సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, రణ్వీస్ విశ్వాస్, బికాస్ ఘరామి, వీరభద్ర చారి, రాచర్ల మహేష్ యాదవ్, పీర్సింగుల తిరుపతి, కొప్పుల శంకర్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్

## భక్తిశ్రద్ధలతో పూజలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** వినాయక చవితి వేడుకల్లో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ప్రాంగణంలో (కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళవారం అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రేనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనగా, వేదబ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. విఘ్నాలు తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరుని కృపతో అంతటా శాంతి సౌభాగ్యాలు సమకూరాలని అదనపు కలెక్టర్ భుజంగరావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కులు పరిరక్షించాలి

## బిఆర్ఎస్ ఆదివాసీ గిరిజన నాయకులు



**ప్రజాపక్షం / జన్నారం :** గిరిజనుల హక్కులను కాపాడుతూ 10 శాతం రిజర్వేషన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేశారని నాయకులు తెలిపారు. తండాలు, గూడాలను గ్రామపంచాయతీలుగా మార్చి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రిజర్వేషన్లను సరిగా అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనుల హక్కులను కాపాడాలని, రిజర్వేషన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేసిఆర్ చేసిన సేవలకు కృతజ్ఞతగా ఈ నెల 17న జన్నారం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఎస్‌టి సెల్ మండల నాయకులు రాములు నాయక్, ఉపసర్పంచ్ తేజావత్ భారత్ నాయక్, బాధావత్ సాయికిరణ్, నాగవత్ రవీందర్, లకావత్ బన్సీలాల్, లౌడియ రాజు, భూక్య శ్రీనివాస్, బాణావత్ తిరుపతి, రాథోడ్ గోపాల్, బాణావత్ లాలు, భూక్య తిరుపతి, భూక్య నాగేష్, లకావత్ ప్రకాష్, బాణావత్ గణపతి పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ :** ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుకుందామని ఉపసర్పంచ్ క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం సుద్దపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఒక కొత్త ఆలోచనతో ముందుకు వచ్చామన్నారు. సుద్దపల్లి గ్రామంలో పేపర్ ప్లేట్లను పూర్తిగా నిషేధించారు. వాటికి బదులు ప్లేట్లు స్టీల్ గ్లాసు ప్రతి అన్నదాన కార్యక్రమంలో వీటినే ఉపయోగించాలని తెలిపారు.ఈ రోజు నుంచి స్టీల్ ప్లేట్లు దాతల సాయంతో కొనుగోలు చేశామని సర్పంచ్ రూపా సతీష్‌రెడ్డి, ఉపసర్పంచ్ క్రాంతి కుమార్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం ఆరోగ్యంగా ఉందామనే సంకల్పంతో ముందుకెళుతున్నామని, దీనికి గ్రామంలోని యువకులు ప్రజలు పెద్ద ఎత్తున సహకరించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు దుంపటి భూమయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వార్డు సభ్యులు చిరంజీవి, నవీన్ గ్రామస్తులు వినోద్‌రెడ్డి, ఆరెపల్లి మోహన్, గణేష్, సంతోష్, రనదీప్, ప్రసాద్, సాయికుమార్ పాల్గొన్నారు.

# డిప్లొమా ఇంజనీర్ నుంచి భారతరత్న అవార్డు తీసుకునే స్థాయికి

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మోక్షగుండం విశ్వేశ్వరయ్య డిప్లమా ఇంజనీర్ నుంచి భారతరత్న అవార్డు తీసుకునే స్థాయికి ఎదిగారని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పీవీ.రాజేశ్వరరావు అన్నారు. ఘనంగా ఇంజనీర్స్ వేడుకలు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం పురస్కరించుకుని పూర్వ విద్యార్థుల సంఘం ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించామన్నారు. ముందుగా విగ్రహానికి రాజేశ్వర్‌రావు, రాథోడ్ శంకర్, ప్రతినిధులు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం 8 మంది ఇంజనీర్లకు ఘనంగా సన్మానించారు. తర్వాత పాలిటెక్నిక్ బ్రాంచ్ టాపర్లకి మెడల్ సర్టిఫికెట్, మెమోంటో బిగాల కృష్ణమూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదివేల చెక్కు సర్టిఫికెట్ ఆరుగురికి అందజేశామన్నారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, రాథోడ్ వంకర్, రాజన్న, రమణ, రాజశేఖర్, మోహన్‌కుమార్, రమణ, రాజశేఖర్, సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, నరేష్, హరికృష్ణ, వీరేశం, గంగాధర్, నర్సయ్య, భూమయ్య, నాగయ్య, ప్రకాష్, సుబ్బారావు, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియ పరిశీలన

**ప్రజాపక్షం/మాక్లూర్ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మండలంలోని చిక్లీ గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియనురెవెన్యూ సిబ్బంది మంగళవారం పరిశీలించారు. నోటీసులందుకున్న ఓటర్లు సమర్పిస్తున్న ధృవీకరణ పత్రాలు, ఆధారాలను పరిశీలించి నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. గ్రామంలోని నోటీసు వచ్చిన ప్రతి ఒక్కరూ ఓటు కోల్పోకుండా సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించేలా అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని నాయకులను బీఎల్ఓలకు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భూమయ్య, ఉపసర్పంచ్ సతీష్, వార్డుసభ్యులు రాజు, బీఎల్ఓ సుభాషిని, సమంత, జీపీఓ జీవన్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా

## టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమంత్ చారి



**ప్రజాపక్షం/జన్నారం :** కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమంత్ చారి తెలిపారు. పొనకల్ గ్రామానికి చెందిన హేమంత్ చారిని తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ నవీన్ పెట్టం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా హేమంత్ చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదోన్నతి కల్పించిన సోషల్ మీడియా విభాగం రాష్ట్ర చైర్మన్ నవీన్ పెట్టంకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సహజ వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

## వ్యవసాయ అధికారి ఆనందరావు

**ప్రజాపక్షం/జైనూర్ :** రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి కృషి చేయాలని జైనూర్, సిర్పూర్‌యు మండలాల వ్యవసాయ అధికారి ఆనందరావు సూచించారు. సిర్పూర్‌యు మండలం పాములవాడ గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ఆనందరావు, ఎఇఒ ప్రీతి పవార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఆనందరావు మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సహజ వ్యవసాయంతో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు నాణ్యమైన పంటలను సాగు చేయవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.





## పారమితను సందర్శించిన ఫిన్లాండ్ విద్యా ప్రతినిధులు

ప్రజాపక్షం / కొత్తపల్లి : కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలను మంగళవారం ఫిన్లాండ్‌కు చెందిన ఫిన్నిష్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ సంస్థ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ విభాగం అధిపతి లారా, సంస్థ భారతదేశ ప్రతినిధి రష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఫిన్లాండ్ విద్యా విధానం, ప్రపంచవ్యాప్తంగా ఆ దేశ విద్యా విధానానికి లభిస్తున్న గుర్తింపు ముఖ్యంగా పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే విధానాలపై ప్రతినిధులు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులతో అనుభవాలను పంచుకున్నారు. ప్రపంచంలోని అనేక విద్యా వ్యవస్థలు పరీక్షలు, ర్యాంకులు, పోటీ, ఒత్తిడికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఫిన్లాండ్ విద్యా విధానం మాత్రం విద్యార్థుల ఆనందం, మానసిక ఆరోగ్యం, సమాన అవకాశాలు, జీవిత నైపుణ్యాలు, స్వయంగా నేర్చుకునే సామర్థ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకమైన మార్గాన్ని అనుసరిస్తోందని ప్రతినిధులు వివరించారు. పరీక్షలు, ర్యాంకులు, ఒత్తిడికి బదులుగా విద్యార్థుల ఆనందం, శ్రేయస్సు, సమాన అవకాశాలు, సృజనాత్మకత, జీవన నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వడమే ఫిన్లాండ్ విద్యా విధాన ప్రత్యేకత అని వారు వివరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు మాట్లాడుతూ పిల్లలు ఆనందంగా, సంతోషంగా నేర్చుకుంటున్నప్పుడు మాత్రమే నిజమైన అభ్యాసం జరుగుతుందని అన్నారు. విద్య అనేది కేవలం ఉపాధ్యాయుల కోసం లేదా తల్లిదండ్రుల కోసం కాకుండా పిల్లలు తమ కోసం తాము నేర్చుకుని తమను తాము మెరుగుపరుచుకునే ప్రక్రియగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. పిల్లలపై ఒత్తిడి పెంచి మార్కులు, ర్యాంకుల కోసం పరుగులు పెట్టించడం కంటే వారు ఆనందంగా నేర్చుకుంటూ తమలోని ప్రతిభను గుర్తించి స్వతంత్రంగా ఎదిగేలా చేయడం ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంచడమే నిజమైన విద్య యొక్క లక్ష్యం అని ప్రసాద్ రావు వివరించారు. పారమిత విద్యా సంస్థల డైరెక్టర్లు ప్రసూన అనుకర్ రావు, రశ్మిత, రాకేశ్, వినోద్ రావు, వియయం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, సమన్వయకర్తలు నిఖిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే..

### అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకుడు




ప్రజాపక్షం/ఎడపల్లి: నైజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల వీరోచిత పోరాటాల ఫలితంగానే 10లక్షల ఎకరాల భూముల పంపిణీ సాధ్యమైందని, సెప్టెంబర్ 17 విలీనం లేదా విమోచనం కాదని ముమ్మాటికి విద్రోహ దినమేనని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు తేల్చి చెప్పారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, పుట్టి నడిపి నాగన్న మాట్లాడారు. నైజాం పాలనలో భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్లు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలను పన్నుల పేరుతో విపరీతంగా పీడించారని విమర్శించారు. దశాబ్దాల పాటు సాగిన వెట్టిచాకిరీ, తీవ్ర అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 5,000 మంది వీరులు ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. ఈ వీరోచిత పోరాటం ఫలంగానే సుమారు 3,000 గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం సాధ్యపడిందని తెలిపారు. నిజాం పాలన ముగిసినప్పటికీ భూస్వామ్య సమాజం స్థానంలోకి పెట్టుబడిదారి సమాజం వచ్చి చేరిందే తప్ప ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని, అందుకే సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాషా రవి, సిద్ధపుశెట్టి, శ్రీపతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ సభలో మంత్రి సీతక్క పచ్చి అబద్ధాలు మాట్లాడారు

### అబద్ధాల పార్టీ ఏదో రాష్ట్ర ప్రజలకు తెలుసు, ముందు మీరిచ్చిన హామీలపై లెక్క చెప్పండి

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మోర్తాడ్ సభలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా సీతక్క వ్యాఖ్యలపై ఒక ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు వెయ్యి రోజులు కావస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా బీఆర్‌ఎస్‌పై అబద్ధాలు ప్రచారం చేయడం సీతక్కకు తగదన్నారు. 'ఎవరిది అబద్ధాల పార్టీ సీతక్క ?' అని ప్రశ్నించిన ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ముందు 100 రోజుల్లో 6 గ్యారెంటీలు, 420 హామీలుఅమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రజలు తమ హామీలను ప్రశ్నిస్తుంటే బీఆర్ఎస్‌పై నిందలు వేయటం మొదలుపెట్టిందని విమర్శించారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయి ? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2500, పెన్షన్ 2000 నుండి 4000 కు పెంపు, తులం బంగారం, రైతులకు రైతుబంధు ఎకరాకు రూ.15 వేల సాయం, అన్నిరకాల వడ్లకు క్వింటాలుకు రూ.12 వేల సాయం, రైతు కూలీలకు రూ.12 వేలు సాయం, యువతకు 2 లక్షల ఉద్యోగాలు, 4000 నిరుద్యోగ భృతి, విద్యార్థినిలకు స్కూటీలు, 5 లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్, ప్రతి కుటుంబానికి ఇల్లు వంటి అనేక హామీలిచ్చిందని ప్రశాంత్‌రెడ్డి గుర్తు చేశారు. 2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో గొప్పలు చెప్పుకోవటం కాకుండా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందా లేదా ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటే హామీ కాదు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని చెప్పటంతో ఎన్నికల సమయంలో మహిళలకిచ్చిన అనేక ఇతర హామీలను దాచిపెట్టలేరన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై చర్చ పెట్టాలని అడిగిన ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేసి బయటకు పంపడమేనా ప్రజాస్వామ్యం ? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి వందలాది కోటల రూపాయల నిధులు తీసుకొచ్చి బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందని ప్రశాంత్ రెడ్డి అన్నారు. అబద్ధాలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్య పెట్టలేరు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను ప్రశ్నిస్తున్న ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేస్తోందని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ఎవరు హామీలిచ్చారు, ఎవరు అభివృద్ధి చేశారు. ఎవరు హామీలు మరిచారు అన్నది ప్రజలు స్పష్టంగా తెలుసన్నారు. బీఆర్‌ఎస్‌ను విమర్శించే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మెనిఫెస్టోనుముందు పెట్టుకుని ప్రజలకిచ్చిన ప్రతి హామీపై లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు మోర్తాడ్ సభలో వాస్తవాలను పక్కన పెట్టి పచ్చి అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలని మంత్రి సీతక్కకు హితవు పలికిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేయడం కాదు, ముందుగా మీ వెయ్యి రోజుల పాలనకు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# పేదల జీవితాల్లో 'కంటి వెలుగు'

### 41 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, రోగులకు అండగా లయన్స్ క్లబ్..

ప్రజాపక్షం/గొల్లపల్లి : నిరుపేదల జీవితాల్లో చూపునిచ్చి వెలుగులు నింపేందుకు రంగధామునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి రంగధామునపల్లి, అగ్గిమల్ల,తిరుమలాపూర్, లక్ష్మీ పూర్, రాములపల్లి గ్రామాల నుండి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి (భాస్కర్ మాడేకర్, లయన్ చిదుర సురేష్) సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని తహశీల్దార్ మహమ్మద్ మాజీద్, ఎంపీడీవో రవీందర్ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్, ప్రోగ్రామింగ్ చైర్మన్, స్థానిక సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ కుమార్‌లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకం తహసీల్దార్ మహమ్మద్ మాజీద్ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం తహసీల్దార్ మహమ్మద్ మాజీద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల ముంగిట్లోకి అత్యాధునిక కంటి వైద్య సేవలను తీసుకురావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎంతోమంది కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ దృష్టి లోపానికి గురవుతున్నారని, అలాంటి వారికి ఇలాంటి ఉచిత శిబిరాలు పునర్జన్మనిస్తాయని పేర్కొన్నారు. పేదలకు మేలుచేసే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలకు రెవెన్యూ యంత్రాంగం తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.

**లయన్స్ క్లబ్, ప్రజాప్రతినిధుల చొరవ ప్రశంసనీయం:** ఎంపీడీవో రవీందర్ రావు ఎంపీడీవో రవీందర్ రావు మాట్లాడుతూ, గ్రామీణ పేదల ఆరోగ్య సంరక్షణ కోసం లయన్స్ క్లబ్, స్థానిక సర్పంచ్ చూపిన ప్రత్యేక శ్రద్ధ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. నేత్రదానం, ఉచిత కంటి శస్త్రచికిత్సల వంటి బృహత్తర కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ శిబిరం అందుకు




చక్కటి నిదర్శనమని ప్రశంసించారు.

**ప్రతి పేదవాడికి కంటి చూపు అందించడమే లక్ష్యం** : లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్‌లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ, దృష్టిలోపంతో బాధపడుతున్న ఏ ఒక్క పేదవాడూ ఆర్థిక స్తోమత లేక చీకట్లలో మగ్గిపోకూడదనే దృఢ సంకల్పంతోనే ఈ శిబిరం చేపట్టామని తెలిపారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో నాణ్యమైన చికిత్స అందిస్తున్నామని, ఎంపికైన రోగులకు శస్త్రచికిత్సతో పాటు రవాణా, మందులు, కళ్లద్దాలు, భోజన వసతిని పూర్తిగా క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా భరిస్తున్నామని వివరించారు.సేవ చేయడం దైవకార్యంతో సమానం: ప్రోగ్రామింగ్ చైర్మన్, సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ కుమార్కార్యక్రమ నిర్వాహకులు, ప్రోగ్రామింగ్ చైర్మన్, స్థానిక సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ నిరుపేదల

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



ప్రజాపక్షం/భీమ్‌గల్ : మద్యం మత్తులో బైక్ నడిపి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన భీమ్‌గల్ పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి సుమారు 1 గంటల ప్రాంతంలో బాబాపూర్ వైపు నుండి రోడ్డుమీద మద్యం మత్తులో బైక్‌ను అతివేగంగా నడిపి పురాణిపేట్‌కు చెందిన ఈగల అక్షయ్ (23) అతని స్నేహితుడు స్వరాజ్ బైక్‌పై వెళుతూ అతివేగంగా వామనం నడపటంతో అదుపు తప్పి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి నర్సాగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. సిఐ సత్యనారాయణగౌడ్ దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు ఎవరు నడపరాదని సిఐ యువతకు సూచించారు.

## వినాయక మంటపాల వద్ద అన్నదానం

ప్రజాపక్షం/మోర్తాడ్ : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం వినాయక మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక మంటపాల వద్ద సాయంత్రం పూజారి కార్యక్రమాలు నిర్వహించాక క్రాజ్ యూత్, వినాయక మంటపం వద్ద అలాగే ఎలాలవాడ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

## ఎడపల్లి గణేష్ మండలికి శోభాయాత్ర ఉత్సవ రథం వితరణ



ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలోని వీర హనుమాన్ గణేష్ మండలికి గ్రామానికి చెందిన బంజ లక్ష్మణ్ పటేల్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సుమారు రూ. 1.70లక్షల విలువైన గణేష్ శోభాయాత్ర ఉత్సవ రథాన్ని మంగళవారం విరాళంగా అందచేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల అనంతరం ఎంతో ఘనంగా నిర్వహించే శోభాయాత్రకు ఈ ఉత్సవ రథం ఉపయోగపడుతుందని, స్వామి వారి సేవలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని ప్రతినిధులు కొనియాడారు. పాల్గొన్న పలువురు బంజ లక్ష్మణ్ పటేల్ దాతృత్వాన్ని, ఆయన సేవా నిరతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ వితరణ కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్చూర్ గంగాధర్, విడిసి చైర్మన్ పోలమల్ల రెడ్డి, గ్రామ పెద్దలు జనగాం మోహన్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్ నాయుడు, పోతన్న, మల్లెపూల శ్రీనివాస్, బంజ పాపయ్య, బొబ్బిలి శ్రీనివాస్, వీర హనుమాన్ గణేష్ మండలి సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో రూ. 1.88లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (కింద మంజూరైన సహాయక చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. మండల కేంద్రానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సుమారు రూ. 1,88,000 విలువ గల ఆరు సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ నిధులు ఎంతో చేయూతనందిస్తాయని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముచ్చుకూరు గంగాధర్‌తో పాటు ముఖ్య నాయకులు నాయుడు శంకర్, రత్నాకర్, యాసాద రాజకుమార్, శివరాం, ప్రసాద్, అల్లాడి శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజురలో కొలువు దీరిన ఏకదంతుడు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని శివాలయంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణ



నాథునికి యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే గ్రామస్తులు యువకులు మొక్కులు మొక్కుతూ విద్యాబుద్ధులు ప్రసాదించాలని వర్షాలు కురవాలని పాడిపంటలు బాగా పండాలని మొక్కారు.అలాగే విగ్రహ దాత దేవోల్లా రాజుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు .

## విద్యుత్ కాంట్రాక్టర్ల నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం /నిర్మల్ :** నిర్మల్ జిల్లా విద్యుత్ కాంట్రాక్టర్ల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో విద్యుత్ కాంట్రాక్టర్లు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు రాజమోహన్, ఉపాధ్యక్షుడు మమ్మద్ సర్దార్, క్యాషియర్, పెద్దిరెడ్డి, సెక్రటరీ మమ్మద్ అరీఫ్ ఉద్దీన్ ఎన్నుకున్నారు. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కాంట్రాక్టర్లకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. యూనియన్ను మరింత బలోపేతం చేసి సభ్యుల సంక్షేమానికి పాటుపడతామని తెలిపారు.

## పరామర్శ



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని కన్గుట్ట గ్రామానికి చెందిన మునిగెల మహేందర్ తండ్రి మునిగెల ఆశన్న ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం వారిని పరామర్శించారు. వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరి వెంట మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి,మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూసింధు శ్రీ హాస్పిటల్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఖానాపూర్ పట్టణంలోని న్యూ సింధుశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పాతదామరాజుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించగా విశేష ఆదరణ లభించింది. గ్రామంలో న్యూ సింధు శ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కొప్పుల లక్ష్మణ్ కు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో డాక్టర్ లక్ష్మి నరసయ్య, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ గా డాక్టర్ ఓం ప్రకాష్



**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుని కి కాకతీయ యూనివర్సిటీ నిర్మల్ జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ గా నియమించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య మాట్లాడుతూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ 11 గా విధులు నిర్వహిస్తున్న వాణిజ్య శాస్త్ర ఆధ్యాపకులు డా ఓం ప్రకాష్ ని నిర్మల్ జిల్లా కన్వీనర్ గా నియమించడం అనేది అభినందనీయం ఓం ప్రకాష్ యొక్క ఉత్తమ సేవల్ని గుర్తించి అలాగే వారు చేసేటువంటి అంకితభావం తో, నిస్వార్థమైనటువంటి సేవలలో నిరంతరం క్యాంపు ల ద్వారా గాని అటు మెడికల్ క్యాంపు ల ద్వారా గాని రెగ్యులర్ ఆక్టివిటిస్ కళాశాలలో జరిగేటువంటి ఆక్టివిటీస్ లలో కానీయండి తనదంటూ ఒక ప్రత్యేకమైన పాత్రను పోషించి ఈరోజు వారి సేవలు జిల్లా స్థాయికి విస్తరింపజేస్తూ కాకతీయ యూనివర్సిటీ వారు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ వారిని జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేయడం అనేది మా కళాశాలకు చాలా గర్వకారణమని .ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గా నియమింపబడిన డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ నాపైన ఇటువంటి బాధ్యతను నమ్మకాన్నించి ఈ బాధ్యత వప్ప చెప్పినందుకు అన్ని యూనిట్లు ఉత్సాహంగా ప్రతి సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా చూస్తూ కాకతీయ యూనివర్సిటీ వారు అలాగే రాష్ట్రస్థాయిలో నుంచి వచ్చేటువంటి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను ఏవైనా కూడా విజయవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఇది తనకు వచ్చినటువంటిది కాదని కళాశాల గుర్తింపు అని వారు ప్రిన్సిపాల్ కు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు డా.ఓం ప్రకాష్ కి అభినందనలు తెలిపారు.

## భోసి గ్రామంలో వెలసిన మహిమాన్విత కర్ర గణనాథుడు

**ప్రజాపక్షం/తానూర్ :** సాధారణంగా వినాయక చవితి అంటే కొత్త మట్టి విగ్రహం, నిమజ్జనం. కానీ తానూర్ మండలం భోసి గ్రామంలో మాత్రం అందుకు భిన్నంగా 63 సంవత్సరాలుగా ఒకే విగ్రహాన్ని పూజిస్తున్నారు.అదే మహిమాన్వితమైన కర్ర వినాయకుడు.1963లో గ్రామ పెద్దలు నిర్మల్ కు చెందిన పాలకొండ గుండాజీ అనే కళాకారుడితో ప్రత్యేకంగా కర్రతో ఈ విగ్రహాన్ని



తయారు చేయించారు.భాద్రపద శుద్ధ చతుర్థి రోజున ప్రతిష్టించిన నాటి నుండి నేటి వరకు అదే విగ్రహాన్ని భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నారు. ఏడాది పొడవునా ఆలయంలోని ప్రత్యేక బీరువాలో ఉంచి, వినాయక చవితి సమయంలో 11 రోజులు మాత్రమే బయటకు తీసి పూజలు చేస్తారు.ఇక్కడి మరో ప్రత్యేకత ఊరంతా ఒకే తాటిపై నిలవడం.ఈ 11 రోజులు గ్రామంలో వేరే విగ్రహం ఉండదు. యువకులంతా మాల వేసి,దీక్షతో స్వామి చెంతనే ఉండి సేవ చేస్తారు. ప్రతిరోజూ దత్త నామస్మరణ, సప్తాహం జరుగుతుంది.ఈ స్వామిని దర్శించుకుంటే కాణిపాకం వెళ్లినంత ఫలం దక్కుతుందని, ముడుపు కడితే కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం.అందుకే మహారాష్ట్ర సరిహద్దు గ్రామమైన భోసికి రెండు రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారు.ఈ వినాయకుడి ఆశీస్సులతోనే తమ గ్రామం అభివృద్ధి చెందిందని గ్రామస్తులు చెబుతారు.ఒకప్పుడు వ్యవసాయంపై ఆధారపడిన గ్రామంలో నేడు 130కి పైగా ప్రభుత్వ ఉద్యోగులు,పిల్లలు ఉన్నత చదువుల్లో రాణించడం స్వామి మహిమే అని వారి విశ్వాసం.

## జాతీయ స్థాయికి ఎంపికైన ముధోల్ గురుకుల పాఠశాల విద్యార్థి



**ప్రజాపక్షం/ముధోల్ :** కరీంనగర్ జిల్లాలో 11,12 తేదీలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో దాదాపుగా వివిధ పాఠ శాలల నుండి 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు రోజులుగా జరిగిన యోగ పోటీలలో 10,12సంవత్సరాల గ్రూపు పిల్లలో ముధోల్ గురుకుల పాఠశాల 5వ తరగతి విద్యార్థి జీ.అఖిలేష్ బంగారు పథకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడని యోగా శిక్ష గురువు సాయినాథ్ తెలిపారు.విద్యార్థిజాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసినా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సురేష్ విద్యార్థిని మంగళవారం పాఠశాలలో శాలువాతో సత్కారం చేశారు.ఉపాధ్యాయులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.అక్టోబర్ 3,4,5,తేదీలలో జైపూర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాలుగొంటారని యోగ శిక్షణ గురువు సాయినాథ్ పేర్కొన్నారు.రానున్న పోటీల్లో సైతం మంచి ప్రతిభ కనబరుస్తారని ఆకాంక్షించారు.

## ప్రజా సేవలో ప్రధానమంత్రి మోదీకి 25 ఏళ్లు



**ప్రజాపక్షం/తానూర్ :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రాజ్యాంగబద్ధమైన ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు.తానూర్ మండలం భోసి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సేవా సంకల్ప్ అభియాన్ లో భాగ్గంగా సెప్టెంబర్ 17న ప్రధాని జన్మదినం సందర్భంగా ఆశీస్సుల దీపం కార్యక్రమం, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ప్రధాని ఆయురారోగ్యాలతో, ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 7 వరకు విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు, సెప్టెంబర్ 25న దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి, సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వరకు ఆత్మీయ మిలన్, అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా, ఖాదీ, స్వదేశీ ప్రచార కార్యక్రమాలు ఉంటాయన్నారు.అక్టోబర్ 7న సేవా జ్యోతి కలశ యాత్ర, అక్టోబర్ 17న సేవా సంకల్ప్ అభియాన్ ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి,గోపా కైలాష్, బిజెపి నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు నారాయణ స్కూల్ విద్యార్థుల ఆపన్నహస్తం



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** నారాయణ స్కూల్,లోకేశ్వరం విద్యార్థులు మానవతా దృక్పథంతో అనాథ పిల్లల కోసం 5,456/ విరాళాలను సేకరించి శ్రీ సాయి అనాథ ఆశ్రమం, నస్పూర్, మంచిర్యాల జిల్లా వారికి నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ పాతర్ల నారాయణ గారి చేతుల మీదుగా విరాళం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. చిన్న వయసులోనే సేవాభావం,మానవతా విలువలను పెంపొందించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

## బోథ్ ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణంలో గలా అనుమతిలేని వ్యాపార సముదాయాలను తొలగించండి

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ లో గత కొన్ని సంవత్సరాలుగా ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో చిరు వ్యాపార సముదాయాలువెలిశాయి.



వాటినితొలగించాలని ఎంపీడీఓకు, పోలిసులకు,బోథ్ గ్రామ పంచాయితీ ఈ.ఓలకు వినతి పత్రాన్ని మంగళవారం అందజేసిన ఫ్రెండ్స్ క్లబ్ మామిటి సభ్యులు.అధికారులుసానుకూలంగాస్పందిస్తూ వెంటనేతొలగించేలా చర్యలు తీసుకుంటామని లేని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిహామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోథ్ ఫ్రెండ్స్ క్లబ్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## భోసి వరసిద్ధి కర్ర వినాయకుడిని దర్శించుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని భోసి గ్రామంలో కొలువైన శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడిని మంగళవారం ముధోల్ శాసనసభ్యులు



పవార్ రామారావ్ పటేల్,దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి వెంట భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి,వివిధ గ్రామాల సర్పంచులు,కౌన్సిలర్లు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఉత్తం బాలేరావ్,భోసి గ్రామ సర్పంచ్ పసుల సాగరబాయినాగనాథ్,వీడీసీ చైర్మన్ రోగల్ బాలాజీ, ఉప సర్పంచ్ సల్ల లక్ష్మణ్, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించి,స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

**భైంసాలో**

పాలజ్ గణనాథున్ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి,ఆలయం లో ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం విగ్నేశ్వరుని జ్ఞాపికను అందజేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ పాలజ్ గణనాథు న్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.కర్ర విగ్నేశ్వరుని గా ఇక్కడి గణనాథుడు ఎంతో పాటు,పలు ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు వస్తారన్నారు.

## అబ్దుల్లాపూర్‌లో కొలువుదీరిన మోక్ష ( కర్ర )వినాయకుడు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో మోక్ష కర్ర వినాయకుని సోమవారం రోజు గ్రామస్తులు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో భాజా భజంత్రీలతో ప్రతిష్టింపజేశారు.ఈ ఉత్సవాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలకు మన జిల్లాతో పాటు పొరుగు జిల్లాలైన అదే విధంగా మహారాష్ట్ర నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో రానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా గ్రామంలో ఒకే గణ వినాయకుని ప్రతిష్టించి పూజలుచేయించిన వినాయకుని ప్రతిష్టిస్తున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామస్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారి పేర్కొన్నారు.

## బడి, గుడి, ఆసుపత్రికి ఉచిత సర్వీస్

**ప్రజాపక్షం / గంగాధర :** గంగాధర మండలం మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, ప్రాథ



మిక ఆరోగ్య కేంద్రంతోపాటు దేవాలయానికి అవసరమైన మరమ్మత్తులను ఏడాదిపాటు ఉచితంగా చేస్తామని మధురానగర్ తాపీ అండ్ సెంట్రింగ్ వర్కర్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజి మల్లిఖార్జునరావు ప్రకటించారు. ఇందుకోసం సంఘం నుండి ఒక మేస్త్రీని, లేబర్‌ను మరమ్మత్తు పనులకు కేటాయిస్తామని తెలిపారు. తాపీ అండ్ సెంట్రింగ్ వర్కర్స్ కార్మిక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం మధురానగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ వేముల భాస్కర్ నూతన కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తూము రాజ్ కుమార్, పెరుగ గవాస్కర్, తూము తిరుపతి, తూము కరుణాకర్, పెరుక మహేశ్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.